క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గోపాల్ యాదవ్

పహాడీషరీఫ్: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని మామిడిపల్లి శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్ అన్నారు. మామిడిపల్లి గ్రామ జూనియర్స్ క్రికెట్ లీగ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. టోర్నమెంట్ నిర్వహణ కోసం తన వంతుగా రూ.8 వేలను విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మామిడిపల్లిలో యువత పెద్దఎత్తున క్రీడా కార్యాక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడలు ఆడటం ద్వారా ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌లతో యువతలో ఐక్యతా భావం కూడా పెంపొందుతుందన్నారు. యువత క్రీడలు ఆడేందుకు ఆలయ ఆవరణ కూడా ఎంతో సౌకర్యవంతంగా మారిందన్నారు.

శ్రీరమణకాలనీ ఫేజ్-2 నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనకార్యవర్గ సభ్యులు

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణకాలనీ సంక్షేమ సంఘం ఫేజ్-2 నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆర్.సంతోష్‌కీర్తి, ఉపాధ్యక్షులుగా వి.కొండల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాస్‌గౌడ్, ఏ.అమర్‌నాథ్‌రెడ్డి, కోశాధికారిగా కె.గురునాథ్‌రెడ్డి లను కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువత రక్తదానం చేయాలి



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నగౌడ్

ఎల్‌బీనగర్: ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రాంమోహన్‌గౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం లక్ష్మీప్రసన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చేవూరి శంకరయ్య, సభ్యులు జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నైట్‌క్యాంపులు విద్యార్థులకు ఎంతో మేలు



నైట్‌క్యాంపులో సందడి చేస్తున్న విద్యార్థులు

హస్తినాపురం: పాఠశాలలో ఏర్పాటు చేసే నైట్ క్యాంపు వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య అవగాహన సదస్సు లాంటిదని ఈ సదస్సు ప్రత్యక్షంగా అనుభవించి ఆనందపడే గొప్ప వేదిక అని అక్షర ఇంటర్నేషనల్ స్కూలు సీఈవో అర్వపల్లి మదన్‌మోహన్‌రావు అన్నారు. హస్తినాపురంలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూలు లో విద్యార్థులకు నైట్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో విద్యార్థులు సరదాగా గడుపుతారన్నారు.

శ్రీధర్‌కు సన్మానం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజిగూడ: రాష్ట్రంలో దళితుల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో కృషి చేస్తుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు.డా బీఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఇటీవల అందజేసిన దళిత రత్న అవార్డు గ్రహీతలైన లింగోజిగూడకు చెందిన శ్రీధర్, పీఅండ్ టీ కాలనీకి చెందిన నగేష్‌లను ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సన్మానించారు.

మహేశ్వరంలో మళ్లీ గులాబీ జెండానే

మంత్రి సబితారెడ్డి



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

మహేశ్వరం: ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దుష్ప్రచారాలు చేసినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం గడ్డపైన గులాబీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని కోళ్లపడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు హన్మగళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా మహేశ్వరం..

మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, డైట్ కళాశాల, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ అదనపు గదుల నిర్మాణం, హాస్టల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహేశ్వరం మండలంలో సరస్వతీ నిలయాలకు అడ్డాగా మారిందన్నారు. మన్సాన్‌పల్లి-కోళ్లపడకల్ వయా ఘట్టుపల్లి బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.15 కోట్ల 20 లక్షలు నిధులు మంజూరు చేశామని త్వరలో టెండర్లు వేసి పనులను ప్రారంభిస్తామన్నారు. శ్రీశైలం జాతీయ రహదారి తుమ్మలూరు గేటు నుంచి మహేశ్వరం వయా తుమ్మలూరు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.14 కోట్ల 20 లక్షల నిధులు మంజూరయ్యాయని పనులు కూడా కొనసాగుతున్నాయన్నారు. గిరిజన తండాల నుంచి గ్రామాలను కలిపే లింకు రోడ్ల నిర్మాణానికి రూ. 9 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేయించామని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

పార్టీలో చేరిన వారికి గుర్తింపు..

మహేశ్వరం అభివృద్ధికి సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లి నిధులు భారీగా తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాను పనిచేస్తామన్నారు. ఇతర పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపునిచ్చి గౌరవిస్తామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో బాలయ్య, మల్లేష్, రాజు, రవీందర్, అనిల్ గౌడ్, భాస్కర్ గౌడ్, కృష్ణ, ప్రశాంత్, శ్రీకాంత్, రవి, రాజు, రమేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మనీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్లపకడల్ ఉప సర్పంచ్ కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు రఘుపతి, పీఏసీఎస్ డైరెక్టర్ సత్యం, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, నాయకులు రమేష్, బాబుయాదవ్, శేఖర్, క్రాంతిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆనందం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఆనందం

మహేశ్వరం: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వర్ణగంటి ఆనందం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం గడికోట మైదానంలో ఎంపీఎల్-6 (మహేశ్వరం ప్రీమియర్ క్రికెట్ లీగ్) పోటీలను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కల్గిస్తామన్నారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటా ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ క్రీడల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, శివగంగ రాజరాజేశ్వర ఆలయ డైరెక్టర్ చంద్రయ్య, మాజీ ఆలయ చైర్మన్ నవీన్, బీఆర్‌ఎస్ నాయకులు రాజేష్, వార్డు సభ్యులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడుదాం

ఇంటింటికీ బీజేపీలో నేతలు

తలకొండపల్లి: రాష్ట్రంలోని అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు గుండ్రాతి జంగయ్య అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని గట్టుప్పలపల్లిలో ఓబీసీ మండలాధ్యక్షుడు డేరంగుల విజయ్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లె పల్లెకు ఓబీసీ-ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథాకలను కరపత్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకొని కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురువేస్తామన్నారు. కార్యక్రమంలో దళితమోర్చా మండలాధ్యక్షుడు రాజు, బూత్ కమిటీ అధ్యక్షుడు పవన్, రాజశేఖర్, యాదగిరి, జగత్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, శివ, అంజి, సురేష్, భాను, భరత్, ఇమ్మిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ అభ్యాస్‌లో సత్తాచాటిన విద్యార్థులు



ఈ అభ్యాస్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

బడంగ్‌పేట్: రవీంద్రభారతి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఈ అభ్యాస్ అభ్యాసోత్సవంలో లార్డ్స్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శాంత బయోటెక్ అధినేత డా.వరప్రసాద్‌రెడ్డి, డా.జయప్రకాష్ నారాయణ సమక్షంలో ఈ విద్యాసంవత్సరం ఈ అభ్యాస్ నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో మొదటి మూడు ర్యాంకులతో పాటు పలు తరగతుల నుంచి 30 మంది విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సొంతం చేసుకున్నారని విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకురావడంలో లార్డ్స్ యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమలో ఈ అభ్యాస్ సీఈఓ డా.బి.ఫణిపవన్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయండి

మంత్రి సబితారెడ్డికి బీఆర్‌ఎస్ నేత వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అబ్దుల్లా

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని 3వ వార్డులో ఆగిపోయిన ఎస్ఎన్‌డీపీ పనులతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల విషయమై స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు అబ్దుల్లా గాలిబ్ మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆదివారం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులు 500 మీటర్ల మేర పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కారణంగా గ్రీన్ సిటీ, డ్రీమ్ సిటీ, నబీల్ కాలనీల్లోని ప్రజలు అసౌకర్యానికి గురవ్వాల్సి వస్తుందని మంత్రికి విన్నవించారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో కూడా త్వరలోనే పాదయాత్ర చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫైసల్ హుస్సేనీ, జహంగీర్ ఖాన్, మహ్మద్ తాహెర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మంత్రి

జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ గౌరవాధ్యక్షుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో విద్యాశాఖ మంత్రి పి.సబితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ముస్లింలకు పండ్లు తినిపించి రోజా విడిపించారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్ స్మరణలో గడపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, సూరెడ్డి కృష్ణారెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, యంజాల జనార్దన్, శ్రీనివాస్ గౌడ్, వాసుబాబు, నిరంజన్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్

తలకొండపల్లి: మండల పరిధిలోని తాళ్లగుట్టతండాలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని జెడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆదివారం ప్రారంభించారు. ట్రస్టు ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందిస్తామన్నారు. తండాలో అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి జెడ్పీటీసీ నిధుల నుంచి రూ.3 లక్షలు అందజేస్తామన్నారు. అదేవిధంగా ఎడవల్లి గ్రామంలో జెడ్పీటీసీ పర్యటించారు. ట్రస్టు ద్వారా 20 మంది నిరుపేదల ఇండ్లను నిర్మిస్తానని ప్రకటించారు. గ్రామంలో ట్రస్టు ద్వారా నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని భరోసా పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌లు కిష్టమ్మ, లక్ష్మణ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య పాల్గొన్నారు.

చింతపల్లిగూడలో..

ఇబ్రహీంపట్నం రూరల్: పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆదిబట్ల మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని చింతపల్లిగూడలో రూ.లక్ష సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ నిర్మాణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



కందుకూరు: బహుమతులు అందిస్తున్న మేయర్ పారిజాత

కందుకూరు: మండల పరిధిలోని బాచుపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, ఆ సంఘం నాయకులు కత్తుల వెంకటేష్, చెవులపల్లి కృష్ణ, స్థానిక సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బడంగ్‌పేట మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి చల్లా నర్సింహారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీపీఎం జిల్లా నాయకుడు దుబ్బాక రాంచందర్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు అనేగాని అశోక్‌గౌడ్, సీపీఎం మండల కార్యదర్శి బి.శ్రీను, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, డైరెక్టర్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ తదితరులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక విద్యార్థినులు, యువతులకు ముగ్గులు పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సురేష్, నాయకులు విజయ్ రాఘవేందర్, శ్రీనివాస్, కుమార్, శంకరయ్య, కిరణ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

బడంగ్‌పేట్: బడంగ్‌పేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆదివారం మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. చల్లని మజ్జిగను, చల్లని మినరల్ వాటర్‌ను దాహార్తులకు అందజేశారు. చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, రాళ్లగూడం సంతోషి, బండారి మనోహర్, నాయకులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర జైహింద్, పెద్దబావి సమరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆమనగల్లు: హైదరాబాద్‌లో అంబేడ్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు గాను ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం బీఆర్‌ఎస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్టించి సీఎం కేసీఆర్ మరోసారి దళిత బాంధవుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ కన్వీనర్ పత్యానాయక్ అన్నారు. అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చుక్క నిరంజన్‌గౌడ్, రామకృష్ణ, సయ్యద్ ఖలీల్, లండం యాదయ్య, భీమయ్య, రమేశ్, గుత్తి బాలస్వామి, సాయిలు, మల్లేశ్, అల్లాజీ, కిరణ్, పరమేశ్, ఆనంద్, అరుణ్, యాదగిరి, రంజిత్, అష్రాఫ్, గణేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ కలమ్మ

కందుకూరు: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఆకులమైలారం సర్పంచ్ గొరిగె కలమ్మరాజు తెలిపారు. మండల పరిధిలోని ఆకులమైలారంకు చెందిన గండు లావణ్యకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఆదివారం ఆమె అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి సబితారెడ్డి చొరవతో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరశెట్టి నందీశ్వర్, ఉప సర్పంచ్ వై.రాంరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకరి తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ పొన్న అంజయ్య, నాయకులు సూరా ప్రభాకర్, పోల్కంపల్లి చంద్రయ్య, తల్లోజు వెంకటేష్, అచ్చన మల్లేష్, మహేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొరికిన బంగారు గొలుసు పోలీసులకు అప్పగింత



బంగారు గొలుసును సీఐకి అందజేస్తున్న జొమాటో సేల్స్ గర్ల్ అలివేలు

హస్తినాపురం: రోడ్డుపై దొరికిన బంగారు గొలుసును పోలీసులకు అప్పజెప్పి తన నిజాయితీని చాటుకున్నారు జొమాటోలో పనిచేస్తున్న సేల్స్‌గర్ల్ అలివేలు, పోలీసు డిపార్టుమెంటులో పనిచేస్తున్న హోంగార్డు రత్నాకర్‌లు. వనస్థలిపురం సీఐ డి.జలేందర్‌రెడ్డి తెలిపిన మేరకు.. నాగార్జున సాగర్ రహదారిపై ఉన్న సాగర్‌కాంప్లెక్స్ దగ్గర ఉన్న జీఎంఆర్ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఉన్న దేవాలయం వద్ద రోడ్డుపై పడి ఉన్న సుమారు 6 గ్రాముల బంగారు గొలుసును జొమాటోలో పనిచేస్తున్న అలివేలు, పోలీస్‌డిపార్టుమెంటులో పనిచేస్తున్న హోంగార్డు రత్నాకర్ లు గుర్తించారు. వెంటనే పోలీసు పెట్రోమొబైల్ -2 ఇంచార్జి వేణుగోపాల్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. ఈ ముగ్గురు కలిసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ జలేందర్‌రెడ్డికి తమకు దొరికిన బంగారు గొలుసును అందజేశారు.వీరిని పోలీసులు అభినందించారు. గొలుసు పోగొట్టుకున్న వారుఆధారాలతో వచ్చి తీసుకెళ్లాలని పోలీసులు కోరారు.

కాంగ్రెస్‌తోనే అవినీతి పాలన అంతం

- టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి
- పార్టీలో పలువురి చేరిక



మంచాల: రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులు

మంచాల: దేశంలో, రాష్ట్రంలో అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి అన్నారు. ఆదివారం దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో మంచాల మండలంలోని సత్తి తండా, లోయపల్లి, బోడకొండ, ఎల్లమ్మ తండా, పటేల్ చెరువు తండా, ఆరుట్ల గ్రామాల నుంచి సుమారు 250 మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆయన స్వాగతం పలికారు. మంచాల గ్రామం నుంచి దండేటికార్ ఫంక్షన్‌హాల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ తీశారు. కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ముత్తయ్య, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గుండ్ల వెంకట్‌రెడ్డి, రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు హతిరాం, సంతోష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి అనుబంధ గ్రామం ఎన్గల్‌గూడకు చెందిన ఉప్పగల్ల వెంకటేష్, ఈరపటం యాదగిరి, మనగనూరి శంకర్, ఈ .శ్రీను, మాచర్ల స్వామి, గువ్వల చంటి, మనగనూరి సురేందర్, మాచర్ల అనిల్, ఎం.శేఖర్, మధు.. మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జడల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫార్మాను రద్దు చేస్తాం..

యాచారం: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, రైతుల అంగీకారం మేరకు కాలుష్యం లేని పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకే ఉపాధి కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. కుర్మిద్ద, నస్దిక్‌సింగారం, తాడిపర్తి, నందివనపర్తి గ్రామాల రైతులు ఆదివారం నగరంలోని మాజీ ఎమ్మెల్యేను కలిసి ఫార్మాసిటీ భూసేకరణలోని ఇబ్బందులు, ఓంకారేశ్వరాలయ భూములను టీఎస్‌ఐఐసీ తీసుకుంటుండటంపై తెలియజేసి అండగా ఉండాలని రైతులు విజ్ఞప్తి చేశారు. మల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరఫున రైతులకు అండగా ఉంటామన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ రైతులు పాల్గొన్నారు.

సమస్యల తిష్ట

- విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కరువు
- రోడ్లపై పారుతున్న మురుగు
- సీసీ రోడ్లు ధ్వంసం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



కాలనీలో ఇంటిపక్కన నిలిచిన మురుగు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా వెలసిన కాలనీల్లో మౌలికవ వసతుల కల్పనలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. కాలనీల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. విద్యానగర్ కాలనీలో మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో మురుగు రోడ్లపైనే ప్రవహిస్తుంది. పలుచోట్ల ఇళ్లమధ్య మురుగు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. మురుగు నిల్వ ఉండటంతో ఈగలు, దోమలు, పందుల బెడద అధికమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్లు నిర్మించాలని ఎప్పటి నుంచో కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇళ్లమధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు వస్తున్నాయని భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. కాలనీలోని పలు ఇళ్లపైనుంచి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పలుమార్లు ఫిర్యాదు చేసినా..

విద్యానగర్ కాలనీలో మొదటిసారిగా కాలనీ సంక్షేమ సంఘం కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాలనీకి చెందిన లయన్స్‌క్లబ్ పీఆర్ఓ పాషాను ఎన్నుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం నుంచి.. మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డిని కలిసి వినతిపత్రాలు అందించారు.

ఎమ్మెల్యే దత్తత తీసుకున్నా..

విద్యానగర్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను ఇటీవల కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ స్వయంగా పరిశీలించారు. కాలనీ సంక్షేమ సంఘం కోరిక మేరకు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీని తాను దత్తత తీసుకున్నారు. ప్రత్యేక నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఇంతవరకు కాలనీలో ఒక్క సమస్యకు కూడా పరిష్కారం చూపలేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.